# బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి


ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి పుష్పగుచ్ఛం అందిస్తున్న ప్రజాప్రతినిధులు

- ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి
- పార్టీ శ్రేణులకు పలు సూచనలు

స్టేషన్ ఘన్‌పూర్, ఆక్టోబర్ 16 : నియోజకవర్గంలో ఎలాంటి వర్గాలు లేవని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సూచించారు. పార్టీ కోసం పని చేసినవారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. కడియంను బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో కలిశారు. స్టేషన్ ఘన్‌పూర్ బీఆర్ఎస్ అభ్యర్థిగా కడియంను ప్రకటించిన సందర్భంగా పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బూర్ల శంకర్, ఎంపీటీసీ రజాక్ యాదవ్, తమ్మడపల్లి (ఐ) సర్పంచ్ అనితా సుధాకర్ బాబు, మార్కెట్ వైస్ చైర్మన్ చందర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల వెంకటస్వామి, ఎంపీటీసీ గుర్రం రాజు, సొసైటీ డైరెక్టర్ తోట సత్యం, బీఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి మోటం ప్రభాకర్, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కనకం రమేశ్, నమిలిగొండ గ్రామ అధ్యక్షుడు కోల హరికృష్ణ పాల్గొన్నారు.

## ముదిరాజ్ మహాసభల జిల్లా ఇన్‌చార్జిగా అశోక్


అలుగు అశోక్


శాగ నాగేశ్

చిల్పూరు, అక్టోబర్ 16 : మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన అలుగు అశోక్‌ను ముదిరాజ్ మహాసభల స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా, చిల్పూరు మండల ముదిరాజ్ మహాసభల ఉపాధ్యక్షుడిగా శాగ నాగేశ్, మండల ప్రచార కార్యదర్శిగా కొత్తపల్లి యాకరాజు నియామకమయ్యారు. సోమవారం నిర్వహించిన సమావేశంలో నియామక పత్రాన్ని జిల్లా ముదిరాజ్ మహాసభల జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య, జనగామ జిల్లా మత్స్య సొసైటీ చీఫ్ ప్రమోటర్ నీల రాజు అందజేశారు. కార్యక్రమంలో శాగ రమేశ్, శాగ శ్రీనివాస్ (బొంబాయి), వద్దుల కుమార్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## దేవీ నవరాత్రి ఉత్సవాలు

జఫర్‌గఢ్, అక్టోబర్ 16 : మండలంలోని తమ్మడపల్లి(జి)లో దేవీ నవరాత్రి వేడుకల్లో ఏఎంసీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు అన్నం బ్రహ్మారెడ్డి సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. పూజారి శేష ఫణి శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రచార రథాలు ప్రారంభం

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 16: నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని వచ్చే ఎన్నికల్లో గెలిపించాలంటూ నిర్వహించే ప్రచార రథాలను బీఆర్ఎస్ జిల్లా నాయకులు చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, బెలిదె వెంకన్న ప్రారంభించారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని ఆర్బీఎస్ మండల సభ్యుడు, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చింతకుంట్ల నరేందర్‌రెడ్డి నివాసంలో రెండు ప్రచార రథాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొమ్మిదేళ్ల కాలంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను గ్రామాల్లో ప్రచారం చేయాలన్నారు. అలాగే కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలకు తెలియజేసి బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బూర్ల శంకర్, మాజీ సర్పంచ్ నీరటి ప్రభాకర్, నీల సోమన్న, గాండ్ల రాజు, జీడి రమేశ్, అంబటి కిషన్ రాజు, సోషల్ మీడియా ఇన్‌చార్జి బీ సమ్మయ్య, పెసరు సారయ్య, బూర్ల రాజు, వెంకటేశ్, రవి, శరత్, వినయ్, శ్రీను, సాంబరాజు, బాస్కుల బాబు, కుమార్, పరశురాములు, కొలిపాక యాదగిరి తదితరులు పాల్గొన్నారు.


ప్రచార రథాలను ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి

### క్లస్టర్ ఇన్‌చార్జి ఇల్లందుల శ్రీనివాస్

జఫర్‌గఢ్, అక్టోబర్ 16 : బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలని బీఆర్ఎస్ తీగారం క్లస్టర్ ఇన్‌చార్జి ఇల్లందుల శ్రీనివాస్ సూచించారు. మండలంలోని తీగారంలో సోమవారం సర్పంచ్ గోనె జయపాల్ అధ్యక్షతన బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇన్‌చార్జ్ ఇల్లందుల శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని అభివృద్ధి, సంక్షేమ పథకాలు తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేసి లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గోనె సంధ్యారాణి, రైతు కోఆర్డినేటర్ గడ్డం రవీందర్, మాజీ సర్పంచ్ ఎల్మకంటి నాగరాజు, నాయకులు కుమారస్వామి, యాదగిరి, ప్రభాకర్, రాజు, సురేందర్, తిరుమలాచారి, సోమ్లా నాయక్, శ్రీధర్, రవి, భాస్కర్, రజినీకాంత్, ఐలయ్య, జ్యోతి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లను చైతన్యం చేయాలి

### బీఆర్ఎస్ మండల నాయకులు

లింగాలఘనపురం : బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను చైతన్యం చేయాలని బీఆర్ఎస్ మండల నాయకులు పిలుపు నిచ్చారు. మండలంలోని ఏనెబావి, మంథోనిగూడెం, మాణిక్యాపురం లింగాలఘనపురంలో సోమవారం జరిగిన బూత్ కమిటీల నియామక సమావేశాల్లో బీఆర్ఎస్ మండల నాయకులు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించే బాధ్యత కార్యకర్తల దన్నారు. సీఎం కేసీఆర్ తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలతో మూడోసారి కేసీఆర్ సీఎం కాబోతున్నారన్నారు. ప్రతి ఓటు బీఆర్ఎస్‌కే పడేలా కార్యకర్తలు శ్రమించాలన్నారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గవ్వల మల్లేశం, మండల మాజీ అధ్యక్షుడు దుంబాల భాస్కర్‌రెడ్డి, ఏదునూరి వీరన్న, విండో చైర్మన్లు మల్గ శ్రీశైలం, బుషిగంపల ఉపేందర్, నాయకులు కారంపురి చంద్రయ్య, కేమిడి యాదగిరి, కే కవితా వెంకటేశ్, లింగాల వెంకటేశ్, ఎండీ జానీమియా, ఏదునూరి యాదగిరి, కత్తుల శ్రీపాల్‌రెడ్డి, కేమిడి వీరస్వామి, చౌదరపెల్లి విజయ భాస్కర్, బోళ్ల సత్యనారాయణ, కాటం కుమారస్వామి, బింగి స్వామి, ఎడ్ల రాజు, కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మీసాల కృష్ణ పాల్గొన్నారు.


జఫర్‌గఢ్ : తిమ్మంపేటలో బీఆర్ఎస్ బూత్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్


లింగాలఘనపురం : సమావేశంలో మాట్లాడుతున్న గవ్వల మల్లేశం


సీఎం కేసీఆర్‌కు నమస్కరిస్తున్న ఆర్బీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజయ్య

## సీఎం కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేత

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 16: జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్య అతిథిగా వచ్చిన సీఎం కేసీఆర్‌కు ఆర్బీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే రాజయ్య హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.


కమిటీ హాల్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న రమేశ్ యాదవ్

## యాదవులకు సీఎం కేసీఆర్ తగిన గుర్తింపు

### బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్‌యాదవ్

రఘునాథపల్లి, అక్టోబర్ 16: సీఎం కేసీఆర్ యాదవులకు తగిన గుర్తింపు ఇచ్చాడని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేశ్‌యాదవ్ అన్నారు. మండలంలోని జాఫర్‌గూడెంలో సోమవారం సీడీఎఫ్ నిధుల ద్వారా నిర్మించనున్న యాదవ సంఘం కమిటీ హాల్ పనులను రమేశ్ పలువురు యాదవ కులస్తులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీమాంధ్ర పాలనలో యాదవులు వెనుకబాటుకు గురయ్యారన్నారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధితో పాటు యాదవులకు గొర్రెల పంపిణీ, దేవస్థాన చైర్మన్లు, రాజకీయంగా సముచిత స్థానం కల్పించారన్నారు. సీఎంకు యాదవులంతా రుణపడి ఉంటామన్నారు. రూ. 5లక్షల సీడీఎఫ్ నిధులతో పనులను ప్రారంభించామని తెలిపారు. త్వరలో జరుగనున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కడియంకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


ఆర్థిక సాయం అందజేస్తున్న సర్పంచ్ రవీందర్

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

చిల్పూరు, అక్టోబర్ 16 : మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడి తల్లి తుత్తురి లక్ష్మి అనారోగ్యంతో సోమవారం మృతి చెందింది. లక్ష్మి మృతదేహానికి సర్పంచ్ ఎదునూరి రవీందర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 2వేల ఆర్థిక సాయంగా అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రచ్చ రవీందర్, నాయకులు ఆర్ వెంకన్న, జే ప్రభాకర్, పీ సంపత్, టీ మల్లేశ్, ఎం రమేశ్, ఏ తిరుపతి, జీ రవి, జీ రాజు, కే సతీష్, జీ రవి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

చిల్పూరు, అక్టోబర్ 16 : మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన ముక్కెర రాములు (65) అనారోగ్యంతో మృతి చెందాడు. రాములు మృతదేహానికి సోమవారం బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మారెపల్లి శ్యామ్‌కుమార్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు యాకూబ్, మాజీ సర్పంచ్ బత్తుల సూర్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు మచ్చ రమేశ్, రంగు రవి, భైరగోని యాదగిరి, కడియం యువసేన సోషల్ మీడియా గ్రామ ఇన్‌చార్జి ఎడ్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.